# రెండు శవాలు

* ఉగ్రశ్రీ *

●

ఆ అర్ధరాత్రి సమయంలో పురువుల కీచు అను ధ్వనులు తప్ప మరేవీ లేవు. అంతా అంధకార మయం.

లోతుకు పోయిన కడుపులో, దించుకు పోయిన కళ్ళతో జీర్ణ వస్త్రంతో ఒక స్త్రీ మూర్తి నిద్రిస్తోంది. ఆమె రొమ్ము నంటి పెట్టుకొని ఆమె నున్న పాప కూడా అదే నిద్రలో వుంది.

ఆచిన్న పాప తన తల్లి శుష్క స్తనాన్ని పట్టుకుని అతి కష్టంమీద పీలుస్తోంది. అందులో పాలు లేకపోవడం సరే, రక్తం కూడా వున్నట్టు కనబడదు. తల్లి లేని బాధ ననుభవిస్తోంది. ఈవిధంగా కఠిన శిలా సదృశదినాలు మూడు కదిలినయ్ వారిపై నుంచి. పాప తృళ్ళిపడి యేడుపు మొదలెట్టింది...

తెల్లవారింది. ఆమెకు మనసు మనసులోలేదు. పాలు లేకపోతే పాపకు చావు. అన్నం లేకపోతే ఆమెకే చావు. పాపను తీసుకువెళ్దామా అంటే తను వెళ్ళడానికే శక్తి లేదు.

శిథిల పర్ణాలనేరి పాపకు శయ్య నేర్పరచింది. కడసారి ముద్దుపెట్టుకుంది. భగవంతునిమీద భారంపడేసి వూరిలోకి దారి తీసింది.

"అమ్మా! పిడికెడు మెతుకులు. తిండి లేక చస్తున్నాం."

"ఆ! మరేం! నీకోసం పెందరాడే వండుకు కూర్చున్నాం. పో"

కదిలింది దరిద్ర దేవత—

"అమ్మా! మూడురోజులునుంచీ తిండి లేదు నాకు. నా పాపకు పాలు అసలే లేవు. చచ్చిపోవడానికి సిద్ధంగావున్నాం తల్లీ! కనికరించు!"

"మేమూ చస్తూనేవున్నాం రేషన్ బియ్యం చాలక."

నడిచిందా శుష్కజీవి—

"......పాపను తీసుకురావడానికే శక్తి లేకపోయింది బాబయ్యా. ఏం చెయ్యను?"

"ఇదొక గమ్మత్తు. అలాగని ఇచ్చిన పాలు తనే త్రాగేస్తుంది. నాకు తెలుసివన్నీ."

"..........."

"ఇదొక వేషం. ఇంట్లో మనుష్యులు కాస్త లోపలున్నారంటే చేతికి దొరికిన వస్తువు లంకించుకోడానికి. ఇలాగే దొంగతనాలు జరుగుతూవుంటయ్. నడు నడు.."

నడు నడు నడు...ఏం అధికారం! ఇదంతా ధనమదాంధతే కదా! మానాభిమానాల్ని చంపుకుని అంతరించే జీవితం

యీవిధంగా సంచరిస్తే సహాయం చెయ్యక పోవడం సరేసరి, పైగా నిందలుమోపటం కూడానా! అయ్యొయ్యొ!!

ఆమె మరలింది తన పాపకడకు. తల తిరగడం మొదలెట్టింది. హృదయంలో అగ్నిపర్వతం పతాల్ మని బ్రద్దలయింది. ఆ చెట్టుకొమ్మలన్నీ ఫెళఫెళమని విరిగిపడు తున్నయనిపించింది. ఏం చేస్తుంది?

ఏం చెయ్యకలదు? ఏడవడానికికూడా శక్తి లేదు. కాంతిహీనమైన కంఠస్వరంతో ఒక గంటసేపేడ్చి, తన చిన్నిపాపతో ఆడుకోవకోటానికి వెళ్ళిపోయింది.


ఆంధ్ర ప్రజానీకానికి

ఒక శుభవార్త!

★

చక్కని అందమైన, అధునాతనమైన రెడీమేడ్ దుస్తులను

తయారుచేయువారు:

**Sundaram Dress Mfg. Co.,**

67, South Pandian Agil Street,

MADURA.

ఏజెంట్లు కావలెను.


ఓ ధనమదాంధా! నీతోటి మానవులిలా రోజురోజుకీ చనిపోతూవుంటే చూసి యెలాగూరుకుంటున్నావ్. నీ పిల్లలే ఐతే యిలాగే చేస్తావా? వాళ్లు బ్రతికున్నప్పుడు సహాయం చెయ్యలేదు. చివరికి వాళ్ళని దహనం చెయ్యడంలోకూడా నీ చేతులు కదిలాయికావే!

ఐనప్పటికీకూడా నిన్ను పొగుడుతూనే వుంటుందీ స్వార్థ ప్రపంచం!

కొండలుమండే
బికులు స్వరాలు
యుష్మద్గ్రహ
ప్రాంగణంలో
　　విన్నావా?
　　కన్నావా?

విశ్వం కూలే
బీదల బాధలు
భవత్పద
సాన్నిధ్యాలో
　　కన్నావా?

కాలే కడుపులు
శుష్క దేహాలు
ఆకలి కేకలు
ఆఖరి కేకలు
　　కన్నావా?
　　విన్నావా?